**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 17.06.2017.**

# <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" ఉత్తర్వులు</u>

ది.18.06.2017వ తేది విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఒన్‌టౌన్, టూటౌన్, సూర్యారావుపేట, సత్యనారాయణపురం, కృష్ణలంక, మాచవరం, పటమట, మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని మొత్తం 25 పరీక్షా కేంద్రాలలో రెండు షిఫ్టులుగా ఉదయం 09.30 నుండి 11.30 గంటల వరకు మద్యాహ్నం 02.30 నుండి 04.30 గంటల వరకు సివిల్ సర్వీస్ పిలిమనరీ పరీక్ష జరుగనున్నది.

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.ఎస్.గారు కమీషనరేట్ పరిధిలో పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద <u>***ది.18.06.2017 వ తేది '144 (2) సి.ఆర్.పి.సి. సెక్షన్ '***</u> అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు, రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు మరియు నెట్ సెంటర్స, జిరాక్స్ సెంటర్సను తెరువరాదు.

-- xx --